కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

మల్యాల: అధికారులను సర్వే వివరాలు అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్ సత్యప్రసాద్

- కలెక్టర్ సత్యప్రసాద్
- జిల్లాలో చేపట్టిన సర్వే పరిశీలన

జగిత్యాల, నవంబర్ 1: జిల్లాలో సమగ్ర కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులకు సూచించారు. జగిత్యాలలోని చిలుకవాడ, పోచమ్మవాడ, అరవింద్‌నగర్‌లో శుక్రవారం అధికారులు చేపట్టిన కుటుంబ సర్వేను పరిశీలించారు. ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. సర్వే చేసిన ఇంటి గోడపై ఖచ్చితంగా స్టిక్కర్ అతికించాలని సూచించారు. సర్వేను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, జిల్లా సహకార అధికారి మనోజ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, మెప్మా ఏవో శ్రీనివాస్, తహసీల్దార్, ఎంపీడీవో పాల్గొన్నారు.

కొడిమ్యాల, నవంబర్ 1: పూడూర్ గ్రామంలో అధికారులు చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేను కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. ఆర్డీవో మధుసూదన్, తహసీల్దార్ రమేశ్, ఎంపీడీవో స్వరూప, ఆర్ఐ కరుణాకర్, తదితరులున్నారు.

మల్యాల, నవంబర్ 1: సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా వివరాలు పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులకు సూచించారు. మల్యాల మండల కేంద్రంతో పాటు ముత్యంపేటలో అధికారులు చేపట్టిన సర్వేను ఆయన పరిశీలించారు. తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో పులి మధుసూదన్, మండల ప్రత్యేకాధికారి, జిల్లా సహకార అధికారి మనోజ్‌కుమార్, ఎంపీడీవో అవునూరి స్వాతి, ఎంపీవో ప్రవీణ్, కార్యదర్శులు శ్రీకాంత్, స్వప్న తదితరులున్నారు.

సర్వేను పరిశీలించిన ఆర్డీవో

మల్లాపూర్/ఇబ్రహీంపట్నం, నవంబర్ 1: గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని ఆర్డీవో శ్రీనివాస్ అధికారులకు సూచించారు. మల్లాపూర్ మండల కేంద్రంతో పాటు రాఘవపేట, సిరిపూర్, ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో అధికారులు సర్వే చేస్తున్న తీరును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ, ఇంటింటికీ వెళ్లి కుటుంబసభ్యుల వివరాలు సక్రమంగా నమోదు చేయాలన్నారు. ఏమైనా సందేహాలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో తహసీల్దార్లు వీర్‌సింగ్, ప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్, ఆర్ఐ సురేశ్‌కుమార్, రెవెన్యూ, పంచాయతీ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సారంగాపూర్, నవంబర్ 1: మండలంలోని పెంబట్ల గ్రామంలో అధికారులు చేపట్టిన ఇంటింటా కుటుంబ సర్వేను ఎంపీడీవో చౌడారపు గంగాధర్ పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి తిరుపతి, అంగన్‌వాడీ టీచర్, కారోబార్ తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 1: మండలంలోని వెల్లుల్ల, చౌలమద్ది, ఆత్మకూర్, తదితర గ్రామాల్లో ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లు, అధికారులు ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేశారు. సర్వే పూర్తయిన ఇంటికి స్టిక్కర్లు అతికించారు. కాగా, చౌలమద్దిలో చేపట్టిన సర్వేను ఇన్‌చార్జి ఎంఈవో చంద్రశేఖర్ పరిశీలించారు.

కథలాపూర్, నవంబర్ 1:చింతకుంట, భూషణరావుపేట గ్రామాల్లో అధికారులు సర్వే చేస్తున్న తీరును ఎంపీడీవో శంకర్ పరిశీలించారు. సర్వే పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ఆయన వెంట కార్యదర్శి ఎండీ గపూర్, సిబ్బంది ఉన్నారు.

జగిత్యాల టూ అరుణాచలం ప్రత్యేక బస్సు

జగిత్యాల టవర్ సర్కిల్, నవంబర్ 1: కార్తీకపౌర్ణమి సందర్భంగా ఈ నెల 15న అరుణాచలంలో జరిగే గిరిప్రదక్షిణకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సును జగిత్యాల డిపో నుంచి నడపనున్నట్లు డిపో మేనేజర్ సునీత తెలిపారు. డీఎం మాట్లాడుతూ, ఈ నెల 13న సాయంత్రం ఐదు గంటలకు జగిత్యాల బస్టాండ్ నుంచి బస్సు బయలుదేరి హైదరాబాద్ మీదుగా అరుణాచలం వెళ్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ కాణిపాకంలోని విఘ్నేశ్వరుడి దర్శనం, వెల్లురులోని మహాలక్ష్మి అమ్మవారి దర్శనం అనంతరం ఈనెల14న రాత్రి అరుణాచలం చేరుకుంటుందన్నారు. అరుణాచలేశ్వర స్వామివారి గిరి ప్రదక్షిణ పూర్తయిన తర్వాత తిరిగి వచ్చే దారిలో 16న ఉదయం శ్రీ అలంపూర్ జోగులాంబ అమ్మవారి శక్తి పీఠం సన్నిధికి వెళ్తుందన్నారు. అదే రోజు సాయంత్రం జగిత్యాలకు చేరుకుంటుందన్నారు. అరుణాచల గిరి ప్రదర్శనను టూర్ ప్యాకేజీలా ఆర్టీసీ అందిస్తోందన్నారు. ఒక్కొక్కరికీ రూ.4,700, పిల్లలకు రూ.3,900 సంస్థ నిర్ణయించిందన్నారు. నాలుగు దేవస్థానాలు, అన్ని సెస్ చార్జీలు, బోర్డర్ టాక్సులు, టోల్ టాక్సులు కలుపుకొని టూర్ ప్యాకేజీ అందిస్తున్నట్లు చెప్పారు. సమీప టీజీఎస్ ఆర్టీసీ రిజర్వేషన్ కౌంటర్లలోనూ సర్వీస్ నంబర్ (75556) ను బుక్ చేసుకోవాలని సూచించారు. వివరాలకు సెల్ నంబర్ 90149 58854, 99633 54699, 96402 05944 సంప్రదించాలన్నారు.

సూరమ్మ ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలి

కథలాపూర్, నవంబర్ 1: వేములవాడ నియోజకవర్గంలోని 50వేల ఎకరాలకు సారు నీరందించే సూరమ్మ ప్రాజెక్టు పనులు వేగవంతం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం కలికోట శివారులోని సూరమ్మ ప్రాజెక్టును నీటి పారుదలశాఖ ఈఎన్‌సీ అనిల్‌కుమార్, సీఈ సుధాకర్‌రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సూరమ్మ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేస్తామన్నారు. కుడి, ఎడమ కాలువ పనుల భూసేకరణకు రైతులు సహకరించాలన్నారు. ఇక్కడ ఎస్ఈ అశోక్‌కుమార్, ఈఈ సంతు ప్రకాశ్‌రావు, పీసీసీ కార్యవర్గ సభ్యుడు తొట్ల అంజయ్య, జిల్లా కార్యదర్శి గోపిడి ధనుంజయ్ రెడ్డి, నాయకులు కల్లెడ గంగాధర్, వాకిటి రాజారెడ్డి, సత్యనారాయణ, ఎండీ అజీమ్, గడ్డం చిన్నారెడ్డి, వంగ మహేశ్, నర్సయ్య, తదితరులున్నారు.

సూరమ్మ ప్రాజెక్ట్ వద్ద ఈఎన్‌సీతో పనులపై చర్చిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

కుట్టు మిషన్ల పంపిణీ

జగిత్యాల టవర్ సర్కిల్, నవంబర్ 1: పట్టణంలోని వాల్మీకి ఆవాసం సేవా భారతి కుట్టు శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందిన ఆరుగురు పేద మహిళలకు ఎండపెల్లి మండలం గుల్లకోటకు చెందిన జల్లెల కిరణ్‌కుమార్ కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మూల శ్రీనివాస్, తిరుపతి ఫౌండేషన్ సభ్యులు మహేశ్, తిరుపతి, మల్లికార్జున్, రాజు, ఆవాసం అధ్యక్షుడు పురుషోత్తం పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

మల్లాపూర్, నవంబర్ 1: మండల కేంద్రానికి చెందిన కరత్ వనిత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నది. గ్రామానికి చెందిన రాఖీ పటేల్ సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం రూ. 6 వేల నగదు అందజేశారు. ఇక్కడ సభ్యులు ముత్యాల ప్రశాంత్, లవంగ శివ, ఇల్లెందుల మనోజ్, కనుక రాకేశ్, మినుగు నరేశ్, సంద వికీ, బెజ్జారపు ధనుష్ తదితరులున్నారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

కోరుట్ల, నవంబర్ 1: పట్టణంలోని సీ ప్రభాకర్ భవన్ ఆవరణలో, మున్సిపల్ కార్యాలయ సమీపంలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు సుతారి రాములు అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికులు సంఘటితంగా పోరాడి హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హమాలీ, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

మేడిపల్లి, నవంబర్ 1: కొండాపూర్ గ్రామంలో ఏఐటీయూసీ ఆవిర్భావ వేడుకలను సంఘ నాయకులు నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మునుగూరి హన్మంతు, దేవదాసు, గంగాచారి, గంగరాజం, రాములు, రెడ్డి, లక్ష్మణ్, పెరమయ్య, రాజయ్య, గంగాధర్, నారాయణ, జీపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెస్‌చార్జీల పెంపుపై విద్యార్థుల హర్షం

మారుతీనగర్, నవంబర్ 1: రాష్ట్ర ప్రభుత్వం డైట్, మెస్, కాస్మోటిక్స్ చార్జీలు పెంచడంపై హర్షం వ్యక్తం చేస్తూ పట్టణంలోని మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల బాలుర పాఠశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ ఎండీ జుబేర్ ఆధ్వర్యంలో విద్యార్థులు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడిగా నాగరాజు

కథలాపూర్, నవంబర్ 1: టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడిగా అంబారిపేట జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయుడు ఇస్లావత్ నాగరాజు ఎన్నికయ్యారు. కథలాపూర్ జడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించారు. ఉపాధ్యక్షులుగా శ్రీనివాస్, శ్రీనివాసస్వామి, ప్రధాన కార్యదర్శిగా మిట్టపెల్లి రాజశేఖర్, జిల్లా కౌన్సిలర్లుగా కొలువూరి కిషన్‌రావు, ఎక్కలదేవి రవి, పిన్నంశెట్టి శివరంజిని, రాజేందర్, కార్యదర్శులుగా కృష్ణసాయి, వెంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. ఎన్నికలను సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొలుగూరి కిషన్‌రావు, నరహరి పర్యవేక్షించారు.

కూరగాయల మార్కెట్‌లో ఎద్దుల వీరంగం

మారుతీనగర్, నవంబర్ 1: పట్టణంలోని కూరగాయల మార్కెట్‌లో గురువారం ఎద్దులు వీరంగం సృష్టించాయి. ఎద్దులు ఒకదానికొకటి పోట్లాడుకోగా ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మెట్‌పల్లి మండలం జగ్గాసాగర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్, కూరగాయలు తీసుకుంటున్న పట్టణానికి చెందిన రాజుకు గాయాలయ్యాయి. శ్రీనివాస్ అపస్మారక స్థితిలోకి వెళ్లగా స్థానికులు అంబులెన్స్‌లో ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మున్సిపల్ అధికారులు స్పందించి కూరగాయల మార్కెట్‌లో ఆవులు, ఎద్దులు తిరగకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ వాసులు కోరుతున్నారు.

రామలింగేశ్వరాలయంలో విప్ పూజలు

ధర్మపురి, నవంబర్ 1: ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అనుబంధ ఆలయమైన శ్రీరామలింగేశ్వరాలయంలో శుక్రవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక్కడ వేద పండితుడు ప్రవీణ్‌కుమార్‌శర్మ ఉన్నారు.

సంఘాలు-కార్యవర్గం

పెగడపల్లి, నవంబర్ 1: పెగడపల్లి మండలం బతికపల్లి గ్రామంలో శుక్రవారం గాయత్రి ఆటో యూనియన్ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కడారి అంజయ్య, ఉపాధ్యక్షుడిగా చెన్నాల అరుణ్, గౌరవాధ్యక్షుడిగా మంద రమేశ్, కోశాధికారిగా మల్యాల రవి, డైరెక్టర్లుగా గంగస్వామి, అనిల్ ఎన్నికయ్యారు.

కళ్యాణి

కొడిమ్యాల, నవంబర్ 1: మండలంలోని నాచుపల్లి గ్రామానికి చెందిన సిరిసిల్ల కళ్యాణిని రాష్ట్ర చేనేత ఐక్యవేదిక మహిళా ఉపాధ్యక్షురాలిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కళ్యాణి మాట్లాడుతూ, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తానని చెప్పారు. కాగా, తన నియామకానికి సహకరించిన సంఘం మండల, జిల్లా, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

బీసీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన ఎమ్మెల్సీ

జగిత్యాల, నవంబర్ 1: తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌ను కరీంనగర్‌లో శుక్రవారం ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. బీసీలకు రాజ్యాంగబద్ధంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్య, ఉద్యోగ, ఆర్థిక, సంక్షేమ కార్యక్రమాల్లో రిజర్వేషన్ల కల్పనకు సంబంధించి బీసీ కమిషన్ చైర్మన్‌కు వినతి పత్రం అందజేశారు.

బీసీ కమిషన్ చైర్మన్‌కు వినతి

జగిత్యాల, నవంబర్ 1: కరీంనగర్‌లో బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్‌ను జగిత్యాల జిల్లా బీసీ నాయకులు కలిసి బీసీలకు చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలకు ఇస్తున్న పథకాలకు చట్టబద్ధత కల్పించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు ముసిపట్ల లక్ష్మీనారాయణ, తిరుపురం రాంచందర్, రాచకొండ రోజా, దండుగుల వంశీ, గుంటి గంగారాం, నులుగొండ సురేశ్, హృషికేష్, తదితరులు పాల్గొన్నారు. అలాగే, బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్‌ను జిల్లా మేదరి సంఘం కమిటీ సభ్యులు కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మేదరి సంఘం సభ్యులు ఇందూరి గంగాధర్, గైని లచ్చన్న, గైని శ్రవణ్ కుమార్, శ్రీనివాస్, అలిపిరెడ్డి లచ్చయ్య, సురేశ్ పాల్గొన్నారు.

మోతే చెరువు కబ్జాకు యత్నం

జగిత్యాల రూరల్, నవంబర్ 1: పట్టణంలోని గోవింద్‌పల్లె నవదుర్గా ఆలయం వద్ద ఎఫ్‌టీఎల్ పరిధిలో మూడు ట్రాక్టర్లతో మట్టి పోసి కబ్జాదారులు చదును పనులు చేపట్టారు. ట్రాక్టర్లను శుక్రవారం మోతే మత్స్యకారులు అడ్డుకొని తహసీల్ కార్యాలయానికి తరలించారు. ట్రాక్టర్లను సీజ్ చేసి కబ్జాకు యత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్, ఆర్డీవోకు మోతే గంగపుత్ర సంఘం సభ్యులు ఫిర్యాదు చేశారు.

కట్నం కోసం వేధించిన అత్తింటి వారిపై కేసు

సారంగాపూర్, నవంబర్ 1: అదనపు కట్నం కోసం వేధిస్తున్న అత్తింటి వారిపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ దత్తాద్రి తెలిపారు. ఆయన తెలిపిన ప్రకారం.. మండలంలోని లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన గాదం జ్యోష్నకు జగిత్యాల రూరల్ మండలం గుల్లపేటకు చెందిన గడ్డం స్వామితో రెండేళ్ల క్రితం వివాహం జరిగింది. స్వామితో పాటు అత్త అమృత, మరిది రమేశ్, ఆడపడచు అనిత, ఆడపడచు భర్త కిషన్ అదనంగా రూ. 5 లక్షలు కట్నం తీసుకురావాలని వేధింపులకు గురి చేసినట్లు తెలిపారు. జ్యోష్న ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దత్తాద్రి తెలిపారు.

నాయీబ్రాహ్మణుల సంబురాలు

జగిత్యాల, నవంబర్ 1: నాయీబ్రాహ్మణుల ఆత్మగౌరవాన్ని పెంచేవిధంగా ప్రధాని నరేంద్రమోడీ కృషి చేస్తున్నారని నాయీబ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు పెండెం మహేందర్ కొనియాడారు. నాయీబ్రాహ్మణ కుల వృత్తిపై కేంద్ర ప్రభుత్వం పోస్టల్ స్టాంపు విడుదల చేసిన సందర్భంగా జిల్లా కేంద్రంలో పెండెం మహేందర్ ఆధ్వర్యంలో శుక్రవారం నాయీబ్రాహ్మణులు స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు జరుపుకొన్నారు. కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు మర్రిపల్లి గంగరాజం, ప్రధాన కార్యదర్శి రాచమల్ల శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మర్రిపల్లి సాగర్, కోశాధికారి రాచర్ల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు కిష్టయ్య, భూపతి, తదితరులు పాల్గొన్నారు.

భార్య హత్య కేసులో భర్త అరెస్ట్

మెట్‌పల్లి/మల్లాపూర్, నవంబర్ 1: భార్యను హత్య చేసిన కేసులో భర్తను అరెస్టు చేసినట్లు డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు తెలిపారు. మెట్‌పల్లి సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మల్లాపూర్ మండలం వేంపల్లికి చెందిన రమేశ్‌కు 2015లో రాయికల్ మండలం అల్లీపూర్‌కు చెందిన సునీత (26)తో వివాహమైంది. జీవనోపాధి కోసం రమేశ్ దుబాయి వెళ్తుంటాడు. నెల క్రితం దుబాయ్ నుంచి తిరిగివచ్చాడు. ఈ క్రమంలో తన భార్య వివాహేతర సంబంధం కలిగి ఉందనే అనుమానంతో ఆమెపై కోపం పెంచుకున్నాడు. ఈ క్రమంలో అక్టోబర్ 30న ఆమెను తీవ్రంగా కొట్టి, గొంతునులిమి హత్యచేశాడు. సునీత తండ్రి గంగారాజం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.. పరారీలో ఉన్న రమేశ్‌ను మల్లాపూర్ మండలం ముత్యంపేట నిజాం దక్కన్ చక్కెర ఫ్యాక్టరీ సమీపంలో పట్టుకుని రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన ఇన్‌చార్జి సీఐ సురేశ్‌బాబు, మల్లాపూర్ ఎస్ఐ కిరణ్‌కుమార్‌ను అభినందించారు.

విద్యుత్ ఫిర్యాదులుంటే 1912ని సంప్రదించండి

జగిత్యాల, నవంబర్ 1: టీజీఎన్పీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన సేవలు అందించే క్రమంలో టోల్‌ఫ్రీ సేవలను విస్తృతం చేస్తున్నామని.. ఎవరైనా ఫిర్యాదు చేయాలనుకుంటే 1912నంబర్‌ను సంప్రదించాలని జగిత్యాల సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజినీర్ సాలీయానాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ, కార్పొరేట్ కార్యాలయం నుంచి టోల్‌ఫ్రీ సేవలు అందుబాటులోకి వస్తాయని, విద్యుత్ వినియోగదారులకు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ట్రాన్స్‌ఫార్మర్‌పై టోల్‌ఫ్రీ నంబర్‌ను ముద్రిస్తున్నామని తెలిపారు. 1912 పై వచ్చిన ఫిర్యాదులను ఉన్నత స్థాయి అధికారులు సమీక్షించి, సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని చెప్పారు.

విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడు

వెల్గటూర్, నవంబర్ 1: ఎండపల్లి మండలం గుల్లకోట జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం ఉదయం పూట పదో తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి ఫిజికల్ సైన్స్ బోధిస్తున్నాడు. ఈ క్రమంలో ఎలుక వినయ్ అనే విద్యార్థి బయటకు వెళ్లి వస్తుండగా ఉపాధ్యాయుడు ఆగ్రహంతో టేబుల్ పై ఉన్న టెస్టర్‌తో బలంగా కొట్టాడు. దీంతో వినయ్ పక్కటెముకలకు తాకి గాయమైంది. ధర్మారంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించి చికిత్స అందించారు. వినయ్ తండ్రి సురేశ్ పోలీసులను ఆశ్రయించాడు. విషయం తెలుసుకున్న సదరు ఉపాధ్యాయుడు పెద్ద మనుషులను మధ్యవర్తిత్వానికి పంపి ఫిర్యాదు చేయకుండా చూశాడు. కాగా, ఈ విషయమై ప్రధానోపాధ్యాయుడు రాంచంద్రంను వివరణ కోరగా విద్యార్థిని కొట్టడం నిజమేనని, కానీ ఉద్దేశ పూర్వకంగా కొట్టలేదన్నారు. సదరు ఉపాధ్యాయుడికి మెమో జారీ చేసి, చర్యలు తీసుకుంటామని తెలిపారు.

జిల్లా స్థాయి చెస్ ఎంపిక పోటీలు

జగిత్యాల రూరల్, నవంబర్ 1: జగిత్యాలలోని మినీ స్టేడియంలో శుక్రవారం జిల్లా స్థాయి బాలబాలికల చెస్ ఎంపిక పోటీలు నిర్వహించినట్లు జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరిగే ఉమ్మడి జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని జిల్లా క్రీడల కార్యదర్శి లక్ష్మీరామ్ నాయక్ పేర్కొన్నారు. ఈ పోటీల్లో పీడీలు అంజయ్య, కోటేశ్వర్, మల్లేశ్వరి, వెంటక్, లక్ష్మి, జమున పాల్గొన్నారు.

టేబుల్ టెన్నిస్ జట్టు ..

జగిత్యాల రూరల్, నవంబర్ 1: జగిత్యాలలోని క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ జట్టు ఎంపిక పోటీలను డీఎస్పీ రఘుచందర్ ప్రారంభించారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ పుప్పాల అశోక్, రంగారావు, క్లబ్ స్పోర్ట్స్ సెక్రటరీ ప్రసాదరావు, జిల్లా క్రీడల కార్యదర్శి లక్ష్మీరామ్‌నాయక్, పేట అధ్యక్షుడు విశ్వప్రసాద్, పీడీలు దయాకర్, గంగాసాగర్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఉప సర్పంచ్ ఔదార్యం

సారంగాపూర్, నవంబర్ 1: బీర్‌పూర్‌లోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల పరిసరాల్లో పెరిగిన పిచ్చిమొక్కలను మాజీ ఉపసర్పంచ్ హరీశ్ బ్లేడ్ ట్రాక్టర్‌తో శుభ్రం చేయించారు. కార్యక్రమంలో గ్రామస్తులు అప్పల జలంధర్, పూడూరి సతీశ్, గంగరవి, కలమడుగు రమేశ్ పాల్గొన్నారు.

నేడు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఇబ్రహీంపట్నం, నవంబర్ 1: మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారని మాజీ ఎంపీపీ జాజాల భీమేశ్వరీ శుక్రవారం ఒక ప్రటకనలో తెలిపారు. లబ్ధిదారులు, బీఆర్ఎస్ శ్రేణులు, మాజీ ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

సర్దార్ వల్లాబ్ బాయ్ పటేల్ జయంతి

రాయికల్, నవంబర్ 1: పట్టణంలో గురువారం తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లాబ్ బాయ్ పటేల్ జయంతి వేడుకలను పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని వల్లాబ్ బాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం సభ్యులు తాటిపాముల విశ్వనాథం, శ్రీరాముల సత్యనారాయణ, చిలివేరి నర్సయ్య, సామల్ల సతీశ్, ఆడెపు రాజేవ్, బొమ్మకంటి నవీన్, ఎలిగేటి రాజకిశోర్, గుట్ట సత్యనారాయణ, బొమ్మకంటి రాంగోపాల్, దాసరి రవి, వాసం స్వామి, మామిడాల నరేంద్ర, మోర నర్సయ్య, కట్టకోల భాస్కర్, దాసరి శ్రీనివాస్, మచ్చ మహేశ్, ఆడెపు లక్ష్మణ్, శ్రీపతి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థి ఎంపిక

రాయికల్, నవంబర్ 1: అల్లీపూర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి అనూష ఉమ్మడి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైంది. విద్యార్థిని ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

అభివృద్ధి పనుల పరిశీలన

కోరుట్ల, నవంబర్ 1: పట్టణంలోని వేంకటేశ్వరాలయంలో ఎస్డీఎఫ్ నిధులు రూ. 10 లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. పార్టీ రాష్ట్ర నాయకుడు కృష్ణారావు, నాయకులు ప్రభాకర్, సత్యనారాయణ, భూమయ్య, అజయ్ ఉన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ

కథలాపూర్, నవంబర్ 1: కథలాపూర్ పోలీస్ స్టేషన్‌ను మెట్‌పల్లి డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు శుక్రవారం తనిఖీ చేశారు. నెల వారీగా స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిఆయన వెంట సీఐ సురేశ్‌బాబు, ఎస్ఐ నవీన్‌కుమార్, పోలీసులు ఉన్నారు.

రక్తదాన శిబిరం

మెట్‌పల్లి, నవంబర్ 1: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు ప్రారంభించారు. పోలీస్ సిబ్బందితో సహా 60 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కోరుట్ల సీఐ సురేశ్‌బాబు, ఎస్ఐలు చిరంజీవి, అనిల్, కిరణ్‌కుమార్, శ్రీకాంత్, రాజు, నవీన్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

జగిత్యాల, నవంబర్ 1: రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు పట్టణంలోని జ్యోతి హైస్కూల్ విద్యార్థి సంజన ఎంపికయ్యారు. ఈనెల 2 నుంచి 4వ తేదీ వరకు మహబూబాబాద్ జిల్లా కేశ సముద్రంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటుందని పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్‌రావు తెలిపారు. సంజనను పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్ రావు, మౌనికరావు, అజిత, రజిత, ఉపాధ్యాయులు అభినందించారు.

జగిత్యాల టౌన్, నవంబర్ 1: రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు జిల్లా కేంద్రంలోని బాలికల హైస్కూల్ విద్యార్థి ఉప్పులేటి అభిలాష్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు రామానుజం తెలిపారు. అభిలాష్‌కు ప్రధానోపాధ్యాయుడు రామానుజం, ఉపాధ్యాయ సంఘం నాయకుడు బోనగిరి దేవయ్య ప్రయాణ ఖర్చుల కోసం నగదు అందజేశారు. కాగా, అభిలాష్‌ను ఉపాధ్యాయులు రజాక్, శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్